నేటి దినపత్రిక
17 సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,9 ఆగస్టు 2024

ఎంపీ పుట్టా మహేష్ లేఖపై స్పందించిన యంత్రాగం

నాగిరెడ్డిగూడెంలో మమ్మరంగా పారిశుద్ధ్య పనులు

ఏలూరు,మేజర్‌న్యూస్ : చింతలపూడి మండలం, నాగిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల డెంగ్యూ జ్వరంతో పుచ్చా సీతారాముడు అనే యువకుడు మృతి చెందడంతో జిల్లా కలెక్టర్‌కు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌లేఖ వ్రాశారు.ఆలేఖకు స్పందించి చింతలపూడి శాసనసభ్యులు సొంగారోషన్ కుమార్ సహకారంతో అధికారులు చర్యలు చేపట్టారు. రోడ్లపై నిలిచిన నీటిని తొలగించారు. మురుగునీటి కోసం జేసీబీలతో కచ్చా కాలువలు తవ్వారు. దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించారు.రోడ్లపై బ్లీచింగ్ పౌడర్ చల్లారు.

– వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి రోగులకు అవసరమైన మందులను అందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులను చింతలపూడి కార్పొరేషన్ కమిషనర్ బీజీ ఎస్పీ రాజు పర్యవేక్షించారు. సత్వర చర్యలు చేపట్టడం అభినందనీయమని, అన్ని పంచాయతీల్లో ఇలాంటి చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ ఆదేశించారు.

పోలవరం డిఎస్‌పిగా వెంకటేశ్వరరావు

పోలవరం,మేజర్‌న్యూస్: పదోన్నతి పొందిన ఎం.వెంక టేశ్వ రరావు పోలవరం డీఎస్పీగా నియమి తులయ్యారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు, భీమడోలు ఇంకా పలు ప్రాంతాల్లో వెంకటేశ్వర రావు ఎస్ఐగా, సీఐగా బాధ్యతలు నిర్వహించారు.తాజా బదిలీల్లో పదోన్నతపైడిఎస్పీగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

అతి త్వరలోనే మహిళలకు
ఉచిత బస్సు సౌకర్యం

నూతన బస్సులు ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

ఏలూరు,మేజర్‌న్యూస్: సూర్యుడు వెల్లిన ప్రతి చోటకు ఆర్టీసీ సేవలు వెళ్తాయని,అతిత్వరలోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.స్థానిక ఏలూరు మొత్తం బస్టాండ్‌లోనూతనబస్ సర్వీసుల ను ఆయన ప్రారంభించారు. ఏసంస్థలు అయినా లాభాల కోసమే కాదని,ప్రజలు తమపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిజం చేయటానికి కూడా కృషి చేయాలన్నారు.గత 5ఏళ్ల వైసిపి పాలనలో ఆర్టీసీ మొత్తం నష్టాలలో కూరుకు పోయిందని,కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ప్రగతి బాట పట్టిస్తున్నామని తెలిపారు.ఏలూరులో 30కి పైగా నూతన ఆర్టీసీ బస్సులను ప్రవేశ పెడు తున్నా మని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి వెల్లడించారు. అంతకముం దుపెదవేగి మండలం దుగ్గిరాలలోనీ దెందులూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణాశాఖమంత్రి రామ్ ప్రసాద్ రెడ్డితో ఎమ్మెల్యే చింత మనేని ప్రభాకర్ ఆత్మీయ సమా వేశం ఏర్పాటు చేశారు.క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన మంత్రిరాం ప్రసాద్ రెడ్డికి పుష్పగుచ్ఛంఅందించి శాలువా లతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.దెందులూరు నియోజక వర్గంలోని రవాణా శాఖ సంబంధిత పలు అంశాలపై మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డితో ఎమ్మెల్యే చింతమనేని చర్చించారు.అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు .అనంతరం జరిగిన అల్పాహార విందులో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి,ఎమ్మెల్యే చింత మనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధా క్రిష్ణయ్య (చంటి), చింతలపూడి ఎమ్మెల్యేసొంగా రోషన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజక వర్గ మండల పార్టీల అధ్యక్షులు మాగంటి మిల్లుబాబు, బొప్పనసుధా,లావేటీ శ్రీనివాస్, నంబూరి నాగం ాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇంచార్జీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు
న్యాయం చేయాలి

- పామాయిల్ రైతులకు ఇంక్యుబేషన్ సెంటర్ నెలకొల్పాలి
- పార్లమెంట్‌లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్

న్యూఢిల్లీ/ఏలూరు,సూర్యబ్యూరో: పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయంలో గురువారం 241 నంబరు ప్రశ్నలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాలకు గాను 7ఇంక్యుబేషన్ కేంద్రాలు మాత్రమే ఉన్నాయని, ఏలూరు జిల్లాలో 1లక్ష మందికి పైగా పామాయిల్‌రైతులుఉన్నారని, వారిసౌకర్యం, పామాయిల్ రైతులలబ్ధికోసం ఏలూరుజిల్లాలో వ్యవసాయ పరిశోధన,ప్రాసెసింగ్,ఉత్పత్తికేంద్రం(ఇంక్యుబేషన్ సెంటర్) ఏర్పాటు చేయాలన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రి సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమల మంత్రి జితిన్ రామ్‌మాన్‌జీని కోరారు.పోలవరం నిర్వాసితుల గురించి మాట్లాడుతూ 1లక్ష ,20 వేల మంది పోలవరం నిర్వాసితులు ఉన్నారని,వారికోసంనూతనఉపాధి అవకాశాలు, నూతన సంస్కృతి, నూతన జీవన విధానం కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఎంపీ కోరారు.దీనిపై సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి జితిన్ రామ్ మాన్‌జీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఏలూరు జిల్లాలో నూతనంగా ఇంక్యుబేటర్ సెంటర్ ఏర్పాటును పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించడం జరిగింది. పోలవరం నిర్వాసితులకు సరియైన లబ్ధి చేకూర్చటానికి ప్రధాని నరేంద్ర మోడి సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సమాధానం ఇచ్చారు.

చెత్త నుండి సంపద సృష్టిపై అవగాహన

డివిజన్ స్థాయి వర్క్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: మండలంలోని పి.అంకంపాలెం పంచాయతీలో చెత్తనుండి సంపద తయారీ నిర్వహణ పై డివిజన్ స్థాయిలో పంచాయతీ అధికారులకు నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని గురువారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్‌లో గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవ ప్రియుడు చేపట్టిన వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించారు.తడి –పొడి ఘన వ్యర్థలను సేకరించి ఎరువుగా మార్చే వర్మీ కంపోస్ట్ యార్డలను ఎమ్మెల్యే పరిశీలించి తయారీ విధానాన్ని తెలుసుకున్నారు.వర్మీకంపోస్ట్ కేజీ పదిరూపాయలకు రైతులకు విక్రయించి ఆదాయాన్ని పొందు తున్నట్లు అధికారుల నుంచి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పారిశుధ్య పనులకు పూర్తి మద్దతు ఇవ్వనన్నట్లు తెలిపారు. గ్రామశుభ్రత –అభివృద్ధి విషయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఎప్పుడుమనకు సహకారం అందిస్తారని కావున పారిశుధ్యం సంబందించి నిర్లక్ష్యం చేయకుండా ఎటువండి సహాయం కావాలన్నా తనను నేరుగా సప్రదించవచు అని ఎమ్మెల్యే చెప్పారు.కరోనా సమయం నుండి వెనుకడుగు వెయ్యకుండా అంకంపాలెం పంచాయతీకి పారిశుద్ధ్య సేవలు అందించిన ముగ్గురు పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చిరు సన్మానం చేసి వారికీ మనిషికి 5 వేలు చెప్పున తన సొంత నిధులు తో పారితోషకం ఇవ్వనన్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా బీజేపీ కార్యదర్శి చాట్రాతి ప్రసాద్,జీలుగుమిల్లి జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, టీడీపీ ప్రెసిడెంట్ సుంకవలి సాయి, బీజేపీ మండల ప్రెసిడెంట్ కొండపల్లి ప్రసాద్, ఎంపీటీసీ నాలి శ్రీను, ఎంపీడీఓ మంగతుయారు, సర్పంచ్ బుద్ధా జగ్గారావు , డిఎల్‌డిఓ ఎం.రాజు, డిఎల్‌పి ఓ.ఎంఈ. రాజవుళ్ళ,ఈవో పిఆర్‌డి నిఖిల్, గ్రామపంచాయతీ కార్యదర్శి దేవ ప్రియుడు డివిజన్ లోని మండలాల ఈవోపీఆర్డీ లు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

శనివారపుపేట కాజ్ వే పైరాకపోకలు నిలిపివేత

– తమ్మిలేరు వరద ఉధృతితో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

ఏలూరు,మేజర్‌న్యూస్ : తమ్మిలేరు లో వరద నీరు ఉధృతి కారణంగా ఏలూరు శనివారపు పేటలో బ్రిడ్జి పైనుండి తమ్మిలేరు నీటి ప్రవాహం పెరగడంతో ముందు జాగ్రత్త చర్యగా శనివారపుపేట కాజ్ వేపై నుండి వరద ఉధృతితగ్గేవరకూతాత్కాలికంగారాకపోకలను నిలిపివేసినట్లు ఏలూరు ఆర్డీఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి తెలిపారు. శనివారపు పేట కాజ్ వే వద్ద గురువారం తమ్మిలేరు వరద ఉధృతిని ఆర్డీఓ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఏలూరు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా.మాలతి ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బందితో శనివారపేట బ్రిడ్జిపై తమ్మిలేరు నీటి ప్రవాహంకు వచ్చు అడ్డంకులను, చెత్తను దగ్గరుండి తొలగిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి డి. శ్రావణ్ కుమార్, నగరపాలక సిబ్బందిరెవిన్యూసిబ్బంది,ప్రభృతులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రద్దీతో ఇబ్బందులు ..కాగా శనివారపుపేట మూసివేతతో ఏలూరు నగరంలో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఫైర్ స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా టీటీడీ కల్యాణ మండపం,జేవియర్ స్కూల్ రోడ్డు నుండి విద్యానగర్, శనివారపు పేట,దుగ్గిరాల వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర రద్దీ ఏర్పడింది.ఆర్టీసీ బస్టాండ్ సిఆర్‌ఆర్ కళాశాల రోడ్డులో తరచూ ట్రాఫిక్ రద్దీ ఏర్పడగా ట్రాఫిక్ పోలీసులు దగ్గరుండి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు.ఉదయం, సాయంత్రం పాఠశాలలు, కాలేజీల బస్సులు రాకపోకతో మరింత రద్దీ ఏర్పడింది.ఆర్టీసీబస్సులువెళ్లడానికికూడాఇబ్బందికర పరిస్థితి నెలకొంది.

అత్యాచారానికి గురైన బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి

ఏపీ ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర నాయక్ పరామర్శ

నూజివీడు,మేజర్‌న్యూస్ :నూజివీడు మండలంలో ఇటీవల అత్యాచారానికి గురైన4సంవత్సరాల బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ఎస్.టి. కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.గురువారం బాలిక ఇంటికి వెళ్లి బాలిక కుటుంబాన్ని శంకర్ నాయక్ పరామర్శించారు.జరిగిన సంఘటనపై బాలిక తల్లితండ్రులను శంకర్‌నాయక్ఓదార్చారు.ఈసందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ జరిగిన సంఘటన దురదృష్టకరమైనదన్నారు.నాగరిక సమయంలో అభం శుభం తెలియని బాలికపై అఘాయిత్య ఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.తప్పుచేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి, కేసు విచారణను వేగవంతం చేస్తున్న పోలీసు, జిల్లా యంత్రాంగాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. సంఘటనను ఫోక్సో చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని,అఘాయిత్యానికి గురైన బాలిక కుటుంబానికి.5లక్షల రూపాయల వరకు పరిహారం అందించాలన్నారు. నివేదికలు అందిన వెంటనే 50 శాతం పరిహారంగా 2. 50 లక్షల రూపాయలు అందించాలని, ఛార్జ్ షీట్ దాఖలు చేసిన తరవాత 25 శాతం, నిందితుడికి శిక్ష పడిన తర్వాతా మిగిలిన 25 శాతం పరిహారం అందించాలని ఆయన కోరారు. సదరు నిరుపేద గిరిజన కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందని ,జరిగిన సంఘటనను ప్రత్యేకమైన కేసుగా పరిగణించి, కేసును త్వరితగతిన విచారణ పూర్తి చేసి, దోషికి కఠిన మైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని శంకర్‌నాయక్అధికారులనుకోరారు. కోట రామచంద్రాపురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి జి. శీను కుమార్, ఇంచార్జి ఆర్డీఓ భాస్కర్, ఇంచార్జి తహసీల్దార్ సుబ్బారావు, సీడీపీ ఓ ఎస్.వై. నూరాని, వ్యవసాయాధికారి చాముండేశ్వరి, గొల్లపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి నెజ్మా ,రురల్ సిఐ రామకృష్ణ, పోలీసు, రెవిన్యూ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

డీఎస్సీకి ఎక్కువమంది అర్హత సాధించాలి

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ : డీఎస్సీ అభ్యర్థులకు నాణ్యమైన కోచింగ్ ఇచ్చి ఉపాధ్యాయ అర్హత సాధించే విధంగా కృషి చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటిడిఏ వద్ద ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్‌ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ట్రైనింగ్ తీసుకుంటున్న అభ్యర్థులకు అన్ని సదుపాయాలు ఉండేలా చూడాలని సిబ్బందిని కోరారు, ఐటీడీఏ నుండి ఎక్కువ మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించాలన్నారు.డైనింగ్ హాల్, వంటశాలను పరిశీలించారు. అనంతరం వెదురు కర్రలతో తయారు చేసిన క్రాఫ్ట్స్, జ్యుట్ బ్యాగ్స్, వెదురు బుట్టలు, కుర్చీలు, తదితర వస్తువులని పరిశీలించారు.ఈనెలతొమ్మిదో తేదీనజరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఇన్ చార్జ్ పి ఓ శ్రీను కుమారు సమక్షంలో మైంటెనెన్సు టీమ్‌కి ఆయన రూ. 1 లక్ష నగదును ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఆయనతోపాటు ఐటీడీఏ ఇన్చార్జి పీవో శ్రీను కుమార్, వైటిసి మేనేజర్ ఇశ్రాయేలు రాజు, గిరిజన సంఘం, ఉపాధ్యాయ సంఘం నాయకులు సోదె రాజు తదితరులు ఉన్నారు.

గ్రేడ్-2 పదోన్నతిపై వెళ్లిన కార్యదర్శి రమేష్

ముదినేపల్లి,మేజర్‌న్యూస్:ముదినేపల్లిమండలంలో వడాలి,ముదినేపల్లి, వైవాక,చిగురుకోట,వణుదురుపలుగ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన గూడపాటి రమేష్ గుడివాడ మండలం శేరీగొల్వేపల్లిబదిలీఅయ్యారు.ఈ సందర్భంగామండల పరిషత్ సీనియర్‌అసిస్టెంట్ ఎం.నాగేశ్వరావు, సర్పంచ్ మరీదు దుర్గశ్రీ హనుమంతువడాలికార్యాలయంలో ఘనంగా సత్కరించారు. మండలంలో సుపరిచితుడైన రమేష్‌ను పలువురు పూలమాలలతో శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది సుబ్బారావు ,డానియేల్ ,ప్రసాద్,సోముల ,మల్లేశ్వరి, నున్న కనకరాజు,కొడవళ్ల పూర్ణచంద్ర రావు,వెలివెల శ్రీనివాసరావు, ప్రవీన్,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

రామన్నగూడెం హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఏకగ్రీవం

ద్వారకా తిరుమల,మేజర్‌న్యూస్: మండలంలోని రామన్న గూడెం హై స్కూల్ విద్యా కమిటీ ఎన్‌డిఎ కూటమి నుండి చైర్మన్‌గా గుత్తుల సీతాదేవి,వైస్ చైర్మన్‌గా పొనుకుమాటి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యరు.కూటమి నేత ఏకగ్రీవంగా కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బ వెంకట రామారావు,జనసేన నాయకులు జుత్తుగ శ్రీనివాస్,జుత్తిగ ఆది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మల్లవరం జడ్పీ హైస్కూల్ చైర్మన్‌గా మాణిక్యం

నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని మల్లవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం డైరెక్టర్లు, చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో భారతల మాణిక్యం చైర్మన్గా ఎన్నికయ్యారు. మొత్తం15మంది డైరెక్టర్లకు గాను పదిమంది డైరెక్టర్లు మాణిక్యం కు మద్దతు ఇవ్వగా చైర్మన్గా ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంది నరసింహారావు,జడ్డు మల్లికార్జున రావు, పులకండంత్రి నాథ్, వెంకటరత్నం, నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో విజయాలు సాధ్యం

సి.బి.ఐ రిటైర్డ్ జేడీ లక్ష్మీ నారాయణ

నర్సాపురం,మేజర్‌న్యూస్:స్థానికశ్రీవై.ఎన్.కళాశాల హెచ్.ఆర్.డి. కేంద్రం, ఐ.క్యూ.ఎ.సి. సంయుక్త ఆధ్వర్యంలో 'క్రమశిక్షణతో మెరుగైన భవిష్యత్ నిర్మాణం'అనేఅంశముపైసదస్సునునిర్వహించారు. గురువారం జరిగినఈ సదస్సుకు ముఖ్య అతిథిగారిటైర్డ్ సి.బి.ఐ. జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీ నారాయణ విచ్చేసి విధ్యార్థులనుఉద్దేశించి మాట్లాడుతూ విధ్యార్థి తన భవిష్యత్ నిర్మాణానికి ముఖ్యంగా కావలసినది 'క్రమశిక్షణ' అని, అది కలిగి ఉంటే మన జీవితాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలన్నా, పదిమందిని ప్రభావితం చేయాలన్నా, భవిష్యత్‌లో అనేక విజయాలు సాధించాలన్నా క్రమశిక్షణ మనల్ని ముందుకు నడిపిస్తుందని అన్నారు.జీవితంలో పైకిఎదగాలంటేక్రమశిక్షణ,సంకల్పం, అంకిత భావం,భక్తిభావం అనే నాలుగు అంశాలు ముఖ్యమైనవని, వాటిని మీరు జీవితంలో అలవాటుచేసుకుని, పాటించినట్లైతే ఉన్నత శిఖరాలకు వెళతారనడంలో ఎటువంటి సందేహం ఉండదని అన్నారు. క్రమశిక్షణ (డిసిప్లేన్) అనేపదాన్ని ఇంగ్లీష్‌లో తీసుకుని వాటి సంఖ్యను కనుక కూడినట్లైతే అది వంద వస్తుందని, మనం మన చదువులలో వందకు వంద సంపాదించాలని ఎలాఅనుకుంటామో,అదిక్రమశిక్షణ నిరూపిస్తుందని,అదేవిధంగా,క్రమశిక్షణతో పాటుగా,వైఖరిలేదాధోరణి (ఆటిట్యూడ్), దేశాన్ని ప్రేమించడం (ఐలవ్ ఇండియా) అనే పదాలు కూడా కూడితే వంద వస్తాయని, కాబట్టిఈమూడు కూడా జీవితాంలో ముఖ్యమని లక్ష్మీనారాయణ అన్నారు.

అలాగే వివేకానందుడు చెప్పిన 'శరీరానికి శిక్షణ, మనసుకు శిక్షణ,మాటకుశిక్షణ, ఆలోచనకు శిక్షణ' అనే నాలుగు అంశాలు కూడా మనల్ని జీవితంలో ఎదగడానికి, సమాజంలో గుర్తింపు రావడానికి సహకరిస్తాయని, అంతే కానీ, క్రమశిక్షణను దాటి ప్రవర్తించి గుర్తింపు రావాలనుకున్న వ్యక్తి ఆ క్షణమే కానీ, భవిష్యత్ లో ఉనికిని కోల్పోతాడని, ప్రస్తుతంయువత సెల్ ఫోన్‌ను ఎక్కువగా ఉపయోగిస్తూ, రీల్స్ చేస్తూ తమ భవిష్యత్ ఇదే అనుకుంటున్నారని, కానీ, చదువు అయిపోయిన తరువాత వెనక్కి తిరిగిచూసుకుంటేశూన్యం కనిపిస్తుందని ఆయన అన్నారు.అప్పుడు చదివి ప్రయాజకులు అవుదామన్నా మనకు సమయం ఉండదని, మన జీవిత ప్రయాణంలో అది ఒకఅవరోధన అని, అందువలన,సెల్‌ఫోన్‌నుమనభవిష్యత్ నిర్మాణానికి వినియోగించుకోవాలని, అలాగే, ప్రముఖ వ్యక్తుల జీవిత గాథలు తెలుసుకోవాలి లేదా చదవాలని, లక్ష్యసాధనకైధ్యానం, ప్రాణాయామంవంటిఆర్ట్‌ఆఫ్‌లివింగ్ నేర్చుకుంటే అవిమననడవడికను, స్థిత ప్రజ్ఞతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.చినమిల్లి సత్యానారాయణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.చింతపల్లి కనకారావు, అకడమిక్ అడ్వైజర్ రిటైర్డ్ సైంటిస్ట్ ఆర్.వి.సుబ్బారావు, డీన్ డా.గంధం శ్రీరామకృష్ణ,హెచ్.ఆర్.డి డైరెక్టర్ డా.చినిమిల్లి శ్రీనివాస్, అధ్యాపకులు విధ్యార్థినీ విధ్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వికెపిలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

పెనుగొండ,మేజర్ న్యూస్:స్వతంత్ర పోరాటంలో చేనేత వస్త్రాల ప్రాధాన్యత ఎంత ప్రాముఖ్యమైందో మహాత్మ గాంధీ నిరూపించారని భారతదేశానికి స్వతంత్రం సాధించడంలో ఖాదీ వస్త్రాలు ఎంతగా దోహదపడ్డాయో వివరిస్తూ చేనేత వస్త్రాల ప్రాధాన్యత గురించి ఎస్వికెపి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు వివరించారు. బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజంగా తయారు చేసే చేనేత వస్త్రాలు శరీరానికి ఎంతో సుఖాన్ని అందిస్తాయని ఎంతో అందంగా ఉంటాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వడలి గ్రామానికి చెందిన అందే కోటిలింగం అనే చేనేత కార్మికుడిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్స్ టి.దివాకర్ ,ఆర్.ఎన్. శ్రీనివాస్, పీ.మీరయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

రాష్ట్ర రహదారులపై టోల్ ఛార్జీల ప్రతిపాదనను విరమించుకోవాలి

ఏలూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర రహదారులపై ప్రయాణించే వాహనాలకు టోల్ ఛార్జీ వసూలు చేయాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. పిపిపిల పేరిట రాష్ట్ర రహదారుల్లో ప్రతిపాదిక టోల్టాక్సులు మోయలేని భారాలుగా మారి రాష్ట్ర రవాణా రంగాన్ని నష్టాలపాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలపై అదనపు భారం పడుతుందని అన్నారు. జిల్లాలో ఏలూరు ంజంగారెడ్డిగూడెం 52 కిలోమీటర్లు ఏలూరు మేడిశెట్టివారి పాలెం వయా చింతలపూడి 68 కిలోమీటర్లు నరసాపురం అశ్వరావుపేట రోడ్డు 125 కిలోమీటర్లు ఈరోడ్ల పై టోల్ గేట్లు పెట్టబోతున్నట్టు వార్తలు వస్తున్నాయని అన్నారు. నూజివీడు విసన్నపేట రోడ్డు కూడా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై వెంటనే పునరా ఆలోచన చేసి ఈ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని రవి డిమాండ్ చేశారు.

పితాని కుటుంబాన్ని పరామర్శించిన నరసాపురం నాయకులు

నర్సాపురం, మేజర్న్యూస్: మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోదరుడు సూర్యనారాయణ ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబాన్ని నర్సాపురంకి చెందిన ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్, మాజీ వైస్ చైర్మన్ కోటిపల్లి ఆనందరావు, మాజీ కౌన్సిలర్లు బొల్లవరపు విజయ భాస్కర్, గోరు సత్తిబాబు గురువారం పరామర్శించారు. కొమ్ముచిక్కాలలోని వారి నివాసానికి వెళ్లిసూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, సూర్య నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసారు.

ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు

భీమడోలు, మేజర్న్యూస్: భీమడోలు మండల పరిధిలో గురువారం చేపట్టిన పాఠశాల యాజమాన్య కమిటీల ఎంపిక ప్రశాంతంగా ముగిసింది. దీనిలో భాగంగా 35 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, రెండు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లతో పాటు, పొలసానిపల్లిలోని అంబేద్కర్ గురుకులం (బాలికల) పాఠశాల లకు ఎన్నికలు నిర్వహించారు. ఉదయం యాజమాన్య కమిటీలో సభ్యుల ఎన్నిక జరిగింది. మధ్యాహ్నం పాలక మండలి ఎన్నిక లు జరగగా ,ఆ తరువాత పాఠశాల యాజమాన్య కమిటీ తొలి సమావేశాన్ని నిర్వహించారు. మండల స్థాయి ఎన్నికల పరిశీలకులుగా భీమడోలు తహసిల్దార్ బి.రమాదేవి తో పాటు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి సహాయకులుగా వ్యవహరించారు.ఇదే క్రమంలో మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, భాస్కర కుమార్ ఎన్నికల సజావుగా జరగడానికి సహకరించారు .అంతకు ముందు రోజే ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వారు పరిశీలించారు.. మండలంలోని పూళ్ళ హైస్కూల్ నుంచి 9 ,10వ తరగతిలకు ఎంపిక కావలసిన తరగతి స్థాయి కమిటీ సభ్యుల ఎన్నిక కోరం లేని కారణంగా నిర్వహించలేదు. మిగిలిన పాఠశాలల నుంచి

550 కమిటీ సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగాయి. ఆ తరువాత పాఠశాలలో వారీగా కమిటీ పాలక మండలి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ల ఎంపికలు ఏకగ్రీవంగా జరిగాయి. పాలకవర్గతొలి సమావేశంలో పాఠశాల అభివృద్ధికి ఇతర కార్యక్రమాలకు సహకరిస్తామని బాధ్యతలను స్వీకరించిన సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.

తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాజరాజేశ్వరి

నర్సాపురం,మేజర్న్యూస్ :తాసిల్దార్‌గా రాజరాజేశ్వరి గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు ఇక్కడతాసిల్దార్‌గా పనిచేసిన ప్రసాద్ బదిలీపై వెళ్లడంతో రాజరాజేశ్వరినిప్రభుత్వం నియమించింది. బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్‌కు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు.ఈమె గతంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా పనిచేశారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాలో విధులు నిర్వహిస్తూ గురువారం తాసిల్దార్‌గా బాధ్యతలుచేపట్టారు.స్వాగతం పలికిన వారిలో డిప్యూటీ తాసిల్దార్లు బెజవాడ సీతారత్నం, నాగదేవి ఇతర కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ప్రముఖ యూరాలజిస్ట్ యాతం లక్ష్మిశ్రీ రంగకు సత్కారం

పాలకొల్లు,మేజర్న్యూస్: స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ భవనము నందు పి ఎం పి, ఆర్.ఎం.పి ప్రాక్టీషనర్ల సమావేశం జరిగింది, ఈ కార్యక్రమానికి అతిథిగా శ్రీ కృతి యూరాలజీ , సూపర్ స్పెషాలిటీ యూరాలజీ ,కిడ్నీ సెంటర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ యాతం లక్ష్మి శ్రీరంగ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన పిఎంపి ఆర్ఎంపి డాక్టర్లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు, కిడ్నీ ఫెయిల్యూర్ ముందుగా గుర్తించాలంటే వాటి లక్షణాలు వివరించి చెప్పారు, ప్రముఖ నగరాల్లో అందించే యూరాలజీ వైద్యం మన ప్రాంతంలో ఆయన తండ్రి కోరిక మేరకు పాలకొల్లు నెలకొల్పానని పేద మధ్యతరగతి అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో హాస్పిటల్ పాలకొల్లులో ప్రాక్టీసు చేస్తున్నానని త్వరలో డయాలసిస్ సెంటర్ కూడా సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు, ఈ కార్యక్రమంలో శ్రీ విజయ ల్యాబ్ అధినేత కొమ్ముల మురళీకృష్ణ, పి ఎం పి అసోసియేషన్ కార్యదర్శి అంబటి శేషగిరి, తౌడ్రాజు, జయరాజు తదితరులు పాల్గొన్నారు, అనంతరం పిఎంపి ఆర్ఎంపి ప్రాక్టీషనర్లు డాక్టర్ లక్ష్మీ శ్రీరంగను ఘనంగా సత్కరించారు,

డిడిఎన్ఎస్ పెంపు హర్షణీయం

కైకలూరు,మేజర్న్యూస్: రాష్ట్రంలోని ప్రైవేటు ఆలయాల్లో ధూప దీప నైవేద్యాల (డిడిఎన్ఎస్) నిమిత్తం అర్చకులకు అందిస్తున్న రూ.6వేలును రూ.10వెలకు పెంచడం హర్షనియమని కైకలూరు నియోజకవర్గ అర్చక ప్రతినిధి చావలి శంకర శాస్త్రి ఓ ప్రకటనలో తెలియ జేశారు. దేవాదాయ శాఖ పరిధిలో లేని ఆలయాల పోషణ నిమిత్తం 2014లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. దీనిపై ఇప్పటికే దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు వివరాలు సేకరిస్తున్నారని త్వరలోనే ప్రైవేట్ ఆలయాలకు ధూప దీప నైవేద్యముల పథకంలో రూ పదివేలు అందనున్నట్లు చెప్పారు. దీనిపై ఎన్డీఏ ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేయడం శుభ సూచకమన్నారు. ఆర్థిభారంతో పలు ఆలయాలు నిర్వహణ కష్టతరంగా మారిందని ధూపదీప నైవేద్యం పథకంలో భాగంగా ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీంతో నియోజకవర్గంలోని కైకలూరు, కలిదిండి,మండవల్లి, ముదినేపల్లి మండలాల్లోని పలువురు అర్చకులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతులను ఆదుకోవాలనే సబ్సిడీపై విత్తనాలు

పొడూరు,మేజర్న్యూస్ :అకాల వర్షాలు, వరద ముంపు ప్రాంతంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ఎన్డీఏ ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందిస్తుందని కూటమి నాయకులు తెలిపారు. పెనుమదం, వద్దిపర్రు గ్రామాల్లో గురువారం రైతులకు సబ్సిడీ విత్తనాలు అందించిన సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుగా అండగా ఉండే మన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చొరవతోనే మన ప్రాంత రైతులకు సబ్సిడీ విత్తనాలు అందుతున్నాయని గొట్టుముక్కల సూర్యనారాయణ రాజుఅన్నారు,ఈకార్యక్రమంలో పెన్మత్స రామభద్ర రాజు, కుక్కల సత్యనారాయణ, దేవరపు దొరబాబు, శిలం శ్రీనివాస్,కడలి ఆంజనేయులు,వడ్లపాటి రాజేంద్ర,విప్పర్తి శారద తదితరులు పాల్గొన్నారు.

నిరంతర కృషితోనే ఉన్నత శిఖరాలు

మాజీ జెడి లక్ష్మీనారాయణ

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్ : విద్యార్థులు నిరంతర కృషి చేయడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బీటెక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం సందర్భంగా మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో నాలుగవ రోజు నిర్వహించిన సదస్సుకు గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ మొదటి సంవత్సరం లోనే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏమీ ఉండదని అన్నారు. సాంకేతిక రంగంలో భాగంగా ఏ వన్ అభివృద్ధి అవుతున్న తరుణంలో విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టాలన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే లక్ష్యాలు సాధించటం సాధ్య మవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల చైర్మన్ కె.వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్, హెచ్ ఓ డి స్వామినాథన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం యాజమాన్యం తరఫున లక్ష్మీనారాయణ ను సత్కరించారు.

నేడు కె.ఆర్ పురంలో ఆదివాసి దినోత్సవ వేడుకలు

ఏలూరు, మేజర్న్యూస్ : అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం కోటరామచంద్రాపురంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 9వ తేదీ నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి జి.శ్రీను కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు,శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు,జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు.

ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో రక్తదాన శిబిరం

పాలకొల్లు, మేజర్న్యూస్: జి .ఎస్ .టి. డిపార్ట్మెంట్, రెడ్ క్రాస్ సొసైటీ నరసాపురం ఆధ్వర్యంలో ఛాంబర్స్ డిగ్రీ , పీజీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈరక్తదాన శిబిరాన్ని కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావురిబ్బన్‌కత్తిరించి ప్రారంభించారు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ కె.వి .నరసింహారావు మాట్లాడుతూ రక్తదానం అనేది ఒక సామాజిక బాధ్యతగా భావించాలని, రక్తదానం వలన నూతన ఉత్తేజం, ఉత్సాహం శరీరంలో కలుగుతుందని మూడు నెలలకు ఒకసారి రక్తదానం ఎన్నిసార్లైనా చేయవచ్చని, రక్త దానం ద్వారా మనిషి ప్రాణాల్ని వారి కుటుంబాన్ని రక్షించిన వారౌతారన్నారు. కళాశాల కార్యదర్శి కలిదిండి రామరాజుమాట్లాడుతూవిద్యార్థిదశనుండి రక్తదానం చేయడం ద్వారా సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్తోందని సమాజ శ్రేయస్సు, జాతి నిర్మాణంలో భాగస్వాములు అవుతారన్నారు, రక్తదానం చేసిన 36 మంది విద్యార్థిని విద్యార్థులను వీరు అభినందిం చారు,ఈ కార్యక్రమంలో పాలకొల్లు రోటరీ అధ్యక్షులు చవాకుల నరేష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దిరిశాల వెంకటేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ కెరాంబాబు అధ్యాపకులు వై, ఆదిత్య, రాజభూషణం జానకి రామయ్య

, నరసాపురం రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ ఛాంబర్స్ డిగ్రీ , పీజీ కళాశాలలో రక్తదాన శిబిరం ద్యార్థులు 15 వేల రూపాయలు రోటరీ సభ్యులు చవాకుల నరేష్‌కు పోలియో డ్రాప్స్‌నిమిత్తం చైర్మన్‌కెవిఆర్ నరసింహారావు కార్యదర్శి కలిదిండి రామరాజు అందజేశారు,

15న అన్న క్యాంటీన్లు ప్రారంభం

భీమవరంలోని 3 అన్న క్యాంటీన్లు పరిశీలించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం,మేజర్న్యూస్: ఆకలితో ఉన్నవారికి పేదవారికి కడుపునిండా భోజనం పెట్టాలనే తలంపుతో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తే వాటిని జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) విమర్శించారు. భీమవరంలోని బుధవారం మార్కెట్, పాత బస్టాండ్, జెపి రోడ్డులోని అన్న క్యాంటీన్లు గురువారం ఎమ్మెల్యే అంజిబాబు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఈనెల 15న అన్ని చోట్ల అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని, 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలో అన్ని చోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదవారి ఆకలిని తీర్చమని, 2019 నుంచి 2024 వరకు వైఎస్సార్ సిప్ జగన్ ప్రభుత్వం హయంలో అన్న క్యాంటీన్లు తొలగించారని అన్నారు. మేలు చేసేవారికి సపోర్ట్ చేయకుండా జగన్ ప్రభుత్వం పేదవారి ఆకలిని అడ్డుకుందని అన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సిస్టమ్ నే నాశనం చేసిందని, ప్రస్తుతం భీమవరంలోని 3 అన్న క్యాంటీన్లు సుమారు రూ 25 లక్షలతో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, రూ 5 లకే పేదవారికి భోజనం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, వబిలిశెట్టి రామకృష్ణ, గాదిరాజు తాతరాజు, రాట్నాల శ్రీనివాస్‌రావు, కొప్పిని డిబాబీ, చల్లారాము,ఉప్పులూరి చంద్రశేఖర్, చిక్కాల వెంకటేశ్వరరావు, నల్లంగంగాధర్ రావుయనమదుర్రు నాగులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మొగల్తూరులో న్యాయ అవగాహన సదస్సు

మొగల్తూరు,మేజర్న్యూస్: ఆంధ్ర రాష్ట్ర ఉమ్మడిజిల్లాలన్యాయ సేవాధికార అధారిటీవారి ఆదేశాల మేరకు నర్సాపురం మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలోగురువారం మొగల్తూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎం.పి.డి.ఒవుంద్రు బాబ్జీ రాజు అధ్యక్షతన జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది చల్లాదానయ్య నాయుడుముఖ్య అదితిగా పాల్గొన్నారు. వితంతువు పించన్ కోసం దరఖాస్తు చేసినా పించన్ రాని వారు మానసిక , అంగ వైకల్యం కలిగిన వారికి మండల న్యాయ సేవా సంస్థ ద్వారా అవసరమైన న్యాయ సహాయం పొందవచ్చునని తెలిపారు.

అదే విధంగా వితంతు పింఛన్ పొందడానికి కావలసిన డాక్యుమెంట్లు ఆధార్ కార్డ్, భర్త మరణ ధృవీకరణ పత్రం మొదలగునవి రెవెన్యూ కార్యాలయంలో అందించాలని ఎం.పి.డి.ఒ బాబ్జీరాజు మాట్లాడారు. మానసికంగా అనారోగ్యంతో బాధపడేవారు, అంగ వైకల్యం కలిగిన వారు కూడా న్యాయ పరంగా వారు పొందవలసిన హక్కుల పై మరో న్యాయవాది ఎర్రం శెట్టి ఫణికర్ తెలిపారు. మొగల్తూరు సి.డి.పి. ఒ. ఊర్మిల మాట్లాడుతూ చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, మొబైల్స్‌కు సోషల్

మీడియాకుదూరంగా ఉంచాలన్నారు. అదేవిధంగా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ముఖ్యంగా మగ పిల్లల్ని తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు.మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదిలీగల్ సర్వీసెస్ సభ్యులు వై. దేవేంద్ర ఫణికర్, వై. సతీష్, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ సి.హెచ్ వెంకటేశ్వరరావు ,మండలి సమాఖ్య అధికారి, వి.ఆర్వోలు , పారా లీగల్ వాలంటీర్ డి. వరలక్ష్మి ,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

రజక ఫెడరేషన్ చైర్మన్ పదవి కాకినాడ రామారావు ఇవ్వాలి

తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్: రజక ఫెడరేషన్ చైర్మన్ పదవి కాకినాడ రామారావుకు ఇవ్వాలని అఖిల భారత ధోబి మహా సంఘం రాష్ట్ర కార్యదర్శి జొన్నాడ శ్రీనివాస్, రజక చైతన్య సేవా సంస్థ జిల్లా కన్వీనర్ ఊనగట్ల నాగ పోసి కృష్ణ అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగాలో కాకినాడ రామారావు గురువారం తాడేపల్లిగూడెం వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జొన్నాడ శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ రామారావు గత 45 సంవత్సరాలుగా టీడీపీ పార్టీలో ఉంటూ పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారన్నారు.

పార్టీ ఆయనను గుర్తించి టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా, రామచంద్రపురం నియోజకవర్గం పరిశీలకులుగా నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా పార్టీకే కాకుండా వారి కుటుంబం రాష్ట్రంలో రజకులకు సేవలు అందించారన్నారు. కావున రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ పదవి కాకినాడ రామారావు ను నామినేట్ చేయాలని రాష్ట్ర రజక సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టిచుక్కల రాము, వెల్దుటి శ్రీనివాస్, పొలామూరి అన్నవరం, అంజూరి శ్రీనివాస్, పిప్పర ప్రసాద్, రేజర్ల భద్రాచలం పాల్గొన్నారు.

మండలంలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

అగిరిపల్లి,మేజర్న్యూస్:మండలంలో ఎస్ఎంసిఎన్నికలు గురువారం ప్రశాంతంగా ఉపాధ్యాయులు నిర్వహించారు. మండల పరిధి అమ్మవారిగూడెం గ్రామఎంపిపి పాఠశాలలోఎస్ఎంసి ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు అంజనాదేవి అధ్యక్షతన గ్రామ సర్పంచ్ జలసూత్రం కొండలరావు, ఉపాధ్యాయుడు వంశీ వశిష్ట ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు.పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్‌గా రాణి మేకల శివనాగమల్లేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా చౌటపల్లి ప్రియాంక లను కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వంశీ వశిష్ట హాజరైన సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొని జయప్రదం చేశారు.

ఎంపిపి శ్రీరామ్ నగర్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌గా నీలిమ, రమణ

ఏలూరు,మేజర్న్యూస్: 2024-26 విద్యా సంవత్సరాలకు సంబంధించిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరామ్ నగర్‌లో గురువారం ప్రశాంతంగా జరిగాయి. పాఠశాలలో తల్లిదండ్రులకు ఆమోదయోగ్యమైన ఇద్దరు వ్యక్తులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా పూదోట నీలిమ, వైస్ చైర్మన్‌గా సోమిరెడ్డి రమణ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేంద్ర సింగ్ తెలిపారు.

అనంతరం ఏర్పాటు చేసిన పాఠశాల విద్యా కమిటీ మొట్టమొదటి సమావేశంలో నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను అభినందించినారు. స్థానిక కార్పొరేటర్ మదిరి నిర్మల మాట్లాడుతూ పాఠశాలను అత్యంత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన సింగ్‌మాస్టర్‌కి అభినందనలు తెలుపుతూ విద్యా విషయాలలో పాఠశాల సాహూ పాధ్యాయిని నన్నేటి అనిత ఎనలేని కృషి చేస్తున్నట్టు తెలిపారు. పాఠశాలకు సంబంధించిన అన్ని విషయాలలో చైర్మన్,వైస్ చైర్మన్‌లు చొరవ చూపాలని ఆమె కోరారు.సమావేశంలో జేవియర్ మాస్టర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

పెంటపాడు,మేజర్న్యూస్: పెంటపాడు మండలంలోని ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో 460 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 200 మంది తల్లిదండ్రులు ఎస్ఎంసి ఎన్నికలకు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు ఎన్నికల అధికారిగా ఎన్.రాజేష్ అధ్యక్షతన ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఒక్కొక్క తరగతి నుండి ముగ్గురు చొప్పున పాఠశాల యాజమాన్య కమిటీకి సభ్యులుగా 15 మందిని ఎన్నికచేయగా,వీరిలో ఇద్దరిని చైర్మన్‌గా కళింగ లక్ష్మణరావు,వైస్ చైర్మన్‌గాకంది వరలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు కోఆప్షన్‌సభ్యులుగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను పాఠశాల ఎన్నికల అధికారి ఎన్.రాజేష్ అధ్యక్షతన నిర్వహించగా, ఎన్నికల పరిశీలకులుగా ఎంఈఓ-2 టీవీ.రామకృష్ణ విచ్చేశారు. ప్రభుత్వం అందించే విద్య పథకాలను విద్యార్థుల తల్లిదండ్రులకు చేరువయ్యేలా కమిటీ సహకరించాలని కోరారు.